విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :107 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 5 సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ‘కాలుష్యం కలుపుతున్నారు.. పన్నులు ఎగ్గొడుతున్నారు’



- ఆంధ్రా పేపర్ మిల్స్‌పై పవన్ తీవ్ర ఆగ్రహం
- రాజమండ్రి వద్ద గోదావరి కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్స్‌దే
- ఆంధ్రా పేపర్ మిల్స్ పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది
- ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం వైఖరిపై పవన్ కల్యాణ్ ఆగ్రహం

అమరావతి

రాజమహేంద్రవరం ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు ఎగవేయటంతో పాటు గోదావరిలో యథేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నారని మండిపడ్డారు. 2016 తర్వాత కాతేరు గ్రామ పంచాయతీకిగానీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు గానీ ఒక్క రూపాయి పన్ను కూడా చెల్లించలేదని పవన్ తెలిపారు. రూ. 21.34 కోట్ల వరకు స్థానిక సంస్థలకు పన్నులు బకాయి ఉందని, నోటీసులు ఇచ్చిన ప్రతిసారీ కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తున్నారని అసహనం -

వివరాలు 2లో..



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- ‘నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

# ఏపీలో లోకల్ బీపీ

- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు
- ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా నోటిఫికేషన్ గానీ, షెడ్యూల్ గానీ రాకపోయినా.. రాజకీయ వేడి మాత్రం అప్పుడే రాజుకుంది.
- అక్టోబర్‌లోగా ఎన్నికలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉండగా..
- ఎస్ఐఆర్, బీసీ రిజర్వేషన్లు, వార్డుల పునర్విభజన వంటి అంశాలపై వైసీపీ న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది.




అమరావతి

నోటిఫికేషన్, షెడ్యూల్ ప్రస్తావనే లేదు. ఇంకా ప్రిలిమినరీ స్టేజ్‌లోనే ఉంది ఏపీలో స్థానిక ఎన్నికల అంశం. కాకపోతే, ఒక్కటొక్కటిగా అడ్డంకులైతే తొలగిపోతున్నాయి. అంతలోనే, ఎన్నికలు కావాలా వద్దా అనే బేసిక్ పాయింట్ మీదే లోకల్ పాలిటిక్స్ వేడెక్కిపోతున్నాయి. ఆరునూరైనా అక్టోబర్‌లోగా ఎన్నికలు జరిపించాలి.. లేకుంటే ఢిల్లీ నుంచి వచ్చే వేలకోట్ల ఫండ్స్ నిలిచిపోతాయ్.. అని గల్లీ వార్‌కి సై అంటోంది కూటమి ప్రభుత్వం. సాంకేతిక అడ్డంకుల్ని క్రియేట్ చేసి ఎన్నికల్ని అడ్డుకునే కుట్ర జరుగుతోందని వైసీపీ వైపు వేలెత్తి చూపుతూ, ఆవిధంగా అపోజిషన్‌పై నైతిక దాడి

వివరాలు 2లో..

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

# పల్లె చెరువులకు కొత్త కళ

- డిప్యూటీ సీఎం పవన్ చొరవ..
- రాష్ట్రంలో రూ. 50 కోట్లతో 105 చెరువుల ఆధునీకరణ
- ఆధునిక హంగులతో ఆహ్లాదకర కేంద్రాలుగా చెరువులు
- వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు, చిల్డ్రన్ పార్కులతో కొత్త రూపు



అమరావతి

సాగు నీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివద్ధిపై లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యుల చొరవకు ‘ప్రధాన మంత్రి కషి సించాయీ యోజన’ పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. పవన్

వివరాలు 2లో..



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.

**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ :**

శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు :**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.




**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం :**

రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన :**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు. 66:34 నిష్పత్తిని గత మూడేళ్లుగా తెలంగాణ అంగీకరించడం లేదు. పోతిరెడ్డిపాడు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తోంది, ప్రస్తుతం వెలిగొండ నుంచి కూడా నీటిని తీసుకుంటోంది. ఈ అంశాలన్నింటినీ సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో సమగ్రంగా చర్చిస్తాం – రమేశ్ బాబు, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు :**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.


తెలంగాణ 200 టీఎంసీల నీటిని కోరింది, ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు. తెలంగాణకు అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్న నీరు మా రాష్ట్ర వాటా నుంచే తీసుకుంటున్నాం, ఎవరి వాటాను అడగడం లేదు – నరసింహమూర్తి, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్

# శ్రీవారి భక్తులను మోసగిస్తున్న 249 వెబ్ సైట్లు

**తిరుమల :** కిలీ వెబ్‌సైట్ల గురించి తిరుమల శ్రీవారి భక్తులను టీటీడీ మరోసారి అప్రమత్తం చేసింది. గదుల కేటాయింపు పేరుతో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ.. పోస్టర్లు, తప్పుడు హామీలతో భక్తులను మోసం చేస్తున్న 249 నకిలీ వెబ్‌సైట్‌లను ఈ సంవత్సరం ఇప్పటివరకు గుర్తించినట్లు టీటీడీ తెలిపింది. ఆ ఫేక్ వెబ్‌సైట్లను తొలగించామని.. రెండు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపింది. ఆన్‌లైన్‌లో టీటీడీ పేరుతో కనిపించే నకిలీ వెబ్‌సైట్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులను హెచ్చరించింది. శ్రీవారి దర్శనం, వసతి, సేవలు, టోకెన్ల విషయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని.. తిరుమలకు సంబంధించిన అన్ని సేవలు, నిబంధనలు, మార్గదర్శకాలపై అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.దర్శనం, గదుల కేటాయింపు అంటూ మోసాలకు పాల్పడుతున్న దళారులపై ఈ ఏడాది ఇప్పటివరకు 30 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు టీటీడీ వెల్లడించింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన 43 మంది టీటీడీ ఉద్యోగులపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. తిరుమలకు వచ్చే భక్తులు తమ సూచనలు, నిబంధనలు పాటిస్తూ.. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని సూచించింది.ఇక తిరుమలకు వచ్చే వెంకన్న భక్తులు తమ వెంట తీసుకువచ్చే వస్తువులపైనా టీటీడీ కీలక సూచనలు చేసింది. తిరుమలకు వచ్చే వాహనాల్లో నిషేధిత వస్తువులను తరలించకుండా అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు టీటీడీ తెలిపింది. నిషేధిత వస్తువులను గుర్తిస్తే.. అలిపిరి టోల్‌గేట్ స్కానింగ్ కేంద్రం వద్దనే సీజ్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు అలిపిరి వద్ద 261 డ్రోన్లు, 105 మెటా స్మార్ట్ గ్లాసెస్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. తిరుమల క్షేత్రంలో భద్రత, గోప్యతను దృష్టిలో పెట్టుకుని శ్రీవారి భక్తులు.. డ్రోన్లు, స్మార్ట్ గ్లాసెస్ వంటి రికార్డింగ్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని విజ్ఞప్తి చేసింది.తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోందన్న టీటీడీ.. పరిమితికి మించి వస్తున్నప్పటికీ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది. వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, బ్రహ్మోత్సవాలు వంటి సమయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. నిర్దేశిత సమయానికే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేలా అన్ని విభాగాలు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది.

భారీగా పెరిగిన లడ్డూల విక్రయం

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. గత ఆరు నెలలుగా కొండపై



భక్తుల రద్దీ పెరిగింది.. ముఖ్యంగా వీకెండ్, సెలవు రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువా కనిపిస్తోంది. టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తుండటంతో స్వామివారి హుండీకి భారీగా ఆదాయం సమకూరుతోంది. గత రెండు, మూడు నెలలుగా వెంకన్నకు కాసుల వర్షం కురిసింది. తాజాగా ఆగస్టు నెలలోనూ స్వామివారికి భారీగా ఆదాయం వచ్చింది.తిరుమల శ్రీవారిని ఆగస్టు నెలలో 24,56,017 మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు వేంకటేశ్వరస్వామివారికి రూ.137.44 కోట్లు కానుకల రూపంలో సమర్పించారు. అలాగే1.30 కోట్ల లడ్డూలను విక్రయించారు. 10.50 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆగస్టు నెలలో ఏకంగా మూడుసార్లు హుండీ ఆదాయం రూ.5 కోట్లు దాటింది. ఆగస్టు 18న అత్యధికంగా 6.12 కోట్ల ఆదాయం సమకూరింది. ఆగస్టు 16న అత్యధికంగా 97,014 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా.. ఆగస్టు 15న అత్యధికంగా 53,090 మంది తలనీలాలు సమర్పించారు. ఆగస్టు 19 నుంచి 28 మధ్య రద్దీ తీవ్రంగా ఎక్కువగా ఉంది.. ఆ సమయంలో దర్శనానికి గరిష్ఠంగా 24 గంటల వరకు సమయం పట్టింది.మరోవైపు రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని ఆధ్వర్యంలో 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో యాగాలు, జపాలు, పారాయణాలు నిర్వహిస్తున్నారు. ఆరుగురు ఋత్వికులు కారీరిష్టి యాగం చేపడుతున్నారు. 12 మంది ఋత్వికులు గోగర్భం తీర్థంలో నడుము లోతు నీళ్లలో నిల్చుని వరుణ, పర్జన్య మంత్రాలను పఠించారు. అదేవిధంగా ఏడు వేద శాఖలకు చెందిన 14 మంది ఋత్వికులు రామాయణం, భాగవతం, మహాభారతంలోని విరాటపర్వం పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.టీటీడీ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో సెప్టెంబరు 4న గోకులాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీకృష్ణ జన్మదిన వేడుకలకు గోసంరక్షణశాల ఆధ్యాత్మిక వేదికగా నిలవనుంది. భక్తిభావాన్ని పెంపొందించేలా గోపూజతో పాటు వేదపఠనం, భజనలు, కోలాటాలు, సంకీర్తనలు, హరికథ తదితర కార్యక్రమాలను టీటీడీ నిర్వహించనుంది. గోకులాష్టమి రోజున ఉదయం 5 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారికి అభిషేకం, 6 గంటలకు వేణుగానం, 7.30 గంటలకు వేదపఠనం నిర్వహిస్తారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులచే భజనలు, కోలాటాలు, ఉదయం 8 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే శ్రీహరి సంకీర్తనలు ఆలపిస్తారు. ఉదయం 10 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, హారతి నిర్వహిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. భక్తులకు స్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. సాయంత్రం టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని దివ్య లీలలు, గోసేవ మహత్యాన్ని వివరించే హరికథ నిర్వహించనున్నారు.

## 'కాలుష్యం కలుపుతున్నారు.. పన్నులు ఎగ్గొడుతున్నారు'

-మొదటిపేజీ తరువాయి

వెలిబుచ్చారు.

రాజమహేంద్రవరం నగరం మొత్తం దాదాపు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటే, ఆ మిల్లు నుంచి 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వస్తున్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వ్యర్థాల్లో పరిమితికి మించి కాలుష్య కారకాలు ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందన్నారు. లీటర్ నీటికి 36 మిల్లీగ్రాముల బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) ఉందని, నిర్ణీత ప్రమాణాల కంటే 20 శాతం అధికమని తెలిపారు. ఫాస్ఫేట్ 5.3 మిల్లీగ్రాములు, సల్ఫైడ్స్ 3.4 మిల్లీగ్రాములు ఉన్నట్లు చెప్పారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాలతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని వివరించారు.

కంపెనీని సీజ్ చేయొచ్చు కానీ

కాలుష్యం కారణంగా నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గి జలచరాల మనుగడకు ఇబ్బంది అవుతోందని, గోదావరి నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పినా పాటించలేదని మండిపడ్డారు. మీ ఉల్లంఘనలకు పరిశ్రమలో కార్యకలాపాలు నిలిపివేసి కంపెనీని సీజ్ చేయొచ్చు, ఏకంగా లైసెన్స్ రద్దు చేయొచ్చన్నారు. అయినప్పటికీ పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందస్తు హెచ్చరికగా షోకాజ్ నోటీసులు ఇచ్చి తప్పుని సరిదిద్దుకునే అవకాశం ఇచ్చి మూడు నెలలైనా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్ కి సమన్స్ జారీ

కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సూచనలు కనీస స్పందన పూర్తిగా కొరవడిందన్నారు. అందుకే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణం ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్?కి సమన్స్ జారీ చేసి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్‌తో పాటు ప్రభుత్వ న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సిళ్లు ఇటువంటి ఉల్లంఘనలకు సంబంధించిన కేసుల విచారణను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజా ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ముందుకు తీసుకువెళ్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఏపీలో లోకల్ బీపీ..

-మొదటిపేజీ తరువాయి

షురూ చేసింది. అటు, వైసీపీ కూడా ఎథికల్లీ, టెక్నికల్లీ, పొలిటికల్లీ అన్ని విధాలుగా లోకల్ హీట్‌కి ఎదురొడ్డి పోరాడాలని డిసైడైంది. అందుకోసం కావల్సిన అస్త్రాల్ని శస్త్రాల్ని తెగ వాడేస్తోంది. ఎన్నికలు మొదలుకాకముందే కాక రేపుతున్న లోకల్ పాలిటిక్స్.. అక్టోబర్ నెల వచ్చి, ఎన్నికల షెడ్యూల్ గనుక రిలీజైతే ఇంకెంత కేక పుట్టిస్తాయో కదా? వరుస అధికారిక కార్యక్రమాలతో బిజీ షెడ్యూల్‌తో సతమతం ఔతున్నా తన ముందున్న అతిపెద్ద రాజకీయ బాధ్యతను కూడా మర్చిపోయే మూడ్‌లో లేరు కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు. గురువారం క్యాబినెట్ సమావేశం ఐపోయ్యాక.. గంటన్నర సేపు మంత్రులతో ప్రైవేట్‌గా మాట్లాడారు సీఎం చంద్రబాబు. అన్నీ పక్కా పొలిటికల్ మాటర్సే. చర్చంతా స్థానిక సంస్థల ఎన్నికల చుట్టూనే తిరిగింది. పట్టణ స్థానికసంస్థలు, పరిషత్ ఎన్నికలు అక్టోబర్ ఆఖరుకల్లా పూర్తి చేస్తామని, ఆలోగా అన్ని లీగల్...

## పల్లె చెరువులకు కొత్త కళ

-మొదటిపేజీ తరువాయి

కళ్యాణ్ దార్శనికత, అభివద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతతో చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా విస్తత స్థాయిలో అభివద్ధి పనులు చేపడుతున్నారు. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, సాగునీటి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించాలన్న సమగ్ర లక్ష్యంతో ఈ అభివద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం రూ.50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 26 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అనంతపురం, పల్నాడు, శ్రీ సత్యసాయి, చిత్తూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే చెరువుల అభివద్ధి పూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివద్ధికి పెద్దపీట వేస్తూ, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు సాగు నీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే భూగర్భ జలాల వద్ధికి తోడ్పడనున్నాయి. చెరువుల ఆధునీకరణ ప్రక్రియలో భాగంగా చెరువు గట్ల బలోపేతం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, ప్రవేశ ద్వారాల నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటు, సిట్టింగ్ బెంచ్‌ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు చెరువుల సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, వినోదానికి అనువైన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం పరిధిలోని వెదుళ్ల చెరువు, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పండూరు చెరువు, గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు, అనంతపురం జిల్లాలో గుడిశెలపల్లి చెరువు, నెల్లూరు జిల్లాలోని వింజమూరు, శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం తదితర చెరువులు పూర్తి స్థాయి అభివద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

## కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్

**ఏలూరు :** నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది.

PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
శనివారం 5 సెప్టెంబర్ 2026

# పల్లె పండుగ 3.0 తో గ్రామీణాభివృద్ధి సాకారం.




మినీ గోకులం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు.

**దేవరపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**పల్లె పండుగ 3.0 తో గ్రామీణాభివృద్ధి సాకారం అవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు వ్యాఖ్యానించారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.4,290 కోట్ల భారీ అంచనా వ్యయంతో గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమమే పల్లె పండుగ 3.0 అని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా శుక్రవారం దేవరపల్లి గ్రామంలో క్యాటిల్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధికి అండగా రూ 300 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా మినీ గోకులాల నిర్మాణానికి కృషి చేస్తుందన్నారు. పశువులకు సురక్షితమైన వసతి కల్పిస్తూ, పశుపోషకులు రైతులకు అండగా నిలుస్తున్న ఈ నిర్మాణాలు గ్రామీణ అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ తో ప్రజలకు భరోసా...




కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు.

**కొత్తపేట, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**ప్రజలకు భరోసా కల్పించడానికే ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా వారి చెంతకే వచ్చి వినతులు స్వీకరించి, సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పేర్కొన్నారు. దేవరపల్లి మట్లదొడ్డిలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వయంగా స్వీకరించారు. మొత్తం 39 వినతులు వచ్చాయి. పలు సమస్యలను ఆయన అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన సమస్యల పై త్వరితగతిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# జిల్లా కోర్టుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి.



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**దశాబ్ద కాలంగా అద్దె భవనంలో కొనసాగుతున్న అనకాపల్లి జిల్లా కోర్టుకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డాది వెంకట్రావు ఆధ్వర్యంలో మాజీమంత్రి, కొణతాల రామకృష్ణ ని కలిసి అనకాపల్లి జిల్లా కోర్టుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీం కోర్ట్ మార్గదర్శకాలు అనుసరించి పది ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అంగీకరించారు. ఈ మేరకు అనకాపల్లి మండలం రేబాక పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో స్థల కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేస్తూ లేఖ రాశారు. స్థల పరిశీలన కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించిన వివరాలను లేఖ ద్వారా బార్ సోసియేషన్ ప్రెసిడెంట్ పడ్డాది వెంకట్రావు హైకోర్టుకు పంపించారు. హైకోర్టు దీనిని పరిశీలించాల్సిందిగా విశాఖపట్నం ప్రిన్సిపాల్ జడ్జ్ కి పంపియున్నారు. అనకాపల్లి జిల్లా అయినందున న్యాయపరంగా విశాఖపట్నం నుండి అనకాపల్లి కోర్టును విడదీయడం జరుగుతుంది అందువలన కక్షిదారులకు మెరుగైన సేవలు అందించాలంటే సొంత భవనాలతో పాటు సరైన వసతులు కలిగి ఉండాలని ఉద్దేశంతో కొణతాల రామకృష్ణ కి విన్నవించడం జరిగిందని అందుకు ఆయన సానుకూలంగా స్పందించినందుకు బారోసోసియేషన్ కమిటీ, సభ్యులు, సీనియర్ న్యాయవాదులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి -- 22 మంది అరెస్ట్

- రూ,59,550 నగదు..
- 21 సెల్ ఫోన్లు స్వాధీనం
- వన్ టౌన్ సీఐ రెడ్డప్ప



**ధర్మవరం,సెప్టెంబర్ 04 (పెన్ సత్తా)** జిల్లా ఎస్పీ,డి.ఎస్.పి. ఆదేశాల మేరకు పర్యవేక్షణలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా ధర్మవరం పట్టణంలోని ఎన్‌జీవో హోమ్ లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడులు నిర్వహించామని వన్టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ, ధర్మవరం వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప,ధర్మవరం టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వీరేష్ రాజశేఖర్ సిబ్బంది సంయుక్తంగా ఈ దాడిలో పాల్గొన్నారు అని తెలిపారు.పేకాట ఆడుతున్న 22 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి:రూ.59,550 నగదు
21, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.అరెస్టు చేసిన వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగుతోందని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.
ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని వారు తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

- వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.
- శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.
- మంచిని కాపాడేందుకే శ్రీకృష్ణావతారం యార్లగడ్డ.
- ధర్మ పరిరక్షణకు శ్రీకృష్ణుని జీవితం ఆదర్శం.





**గన్నవరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**మంచిని కాపాడేందుకు, చెడును అంతం చేసేందుకు శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం లోని ప్రసాదంపాడు గ్రామంలో యాదవ్ యూత్, రామవరప్పాడు గ్రామంలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వివిధ రకాల పుష్పాలతో శ్రీకృష్ణుని విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మహావిష్ణువు ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణావతారం ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిందన్నారు. అధర్మం పెరిగిన ప్రతిసారీ దైవం అవతరించి ధర్మాన్ని స్థాపిస్తుందనే సందేశాన్ని శ్రీకృష్ణుని జీవితం ప్రపంచానికి చాటిందని చెప్పారు. ప్రపంచానికి భగవద్గీతను బోధించి కర్తవ్యాన్ని, ప్రేమ తత్వాన్ని, ధర్మ మార్గాన్ని చూపిన మహనీయుడు శ్రీకృష్ణుడని కొనియాడారు. ఎక్కడ శ్రీకృష్ణుని నామస్మరణ ఉంటుందో అక్కడ ఆనందం, శాంతి, సౌభాగ్యం నెలకొంటాయని, పిల్లల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం కళకళలాడుతుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణుని కృపాకటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెనుకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై మంత్రి సవిత సమీక్ష.

- మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..
- అన్ని వార్డుల్లో కూటమి జెండా ఎగరాలి మంత్రి.




**పెనుకొండ, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:** పెనుకొండ క్యాంపు కార్యాలయంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై నాయకులతో మంత్రి చర్చించారు. పెనుకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసర మైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కృషి చేయాలని నాయకులకు తెలిపారు. అదే విధంగా మరికొద్ది రోజుల్లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
పెనుకొండ మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను కూటమి కైవసం చేసుకునేలా సమష్టిగా పనిచేయాలని మంత్రి సవిత నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులతో పట్టణం లోని ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను గెలిపించేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించు కోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## రాధాదేవిగా శతకం పట్టు కనకదుర్గ దేవి.




**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:** గవరపాలెం శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయములో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో శ్రావణమాసం నాలుగో శుక్రవారం, కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కె హరి నారాయణ, ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి రాధాదేవిగా విశేషాలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరుల కమిటీ సభ్యులు, మరిడిమాంబ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు తో రాధాకృష్ణ వేషధారణ పోటీలు.



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**గౌరీ పంచాయతన దేవాలయంలో విరిసిన గౌరీ గీతా మందిరం నందు శ్రావణమాసం కృష్ణాష్టమి శుక్రవారం సందర్భంగా భక్తులు సహకారంతో వివిధ రకాల స్వీట్లు ఫలములతో స్వామివారిని అలంకరణ చేశారు. చిన్నారులు చే రాధాకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించారు. ఉట్టి ఉత్సవం, కోలాటకం భక్తి గీతాలు తో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మళ్ల సూర్య ప్రకాష్ రావు, కృష్ణ మందిరం కన్వీనర్లు కొణతాల రాజాబాబు, వేగి సత్యవతి, ఆడారు లక్ష్మి, మల్ల అప్పియమ్మ, పాలకవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నక్కపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:** మండలంలో పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా సీతంపాలెం, వేంపాడు, చినదొడ్డిగల్లు, ఉపమాక, సారిపల్లి వారి పాలెం, దేవవరం గొడిచర్ల తదితర గ్రామాల్లో ఉన్న శ్రీకృష్ణుని ఆలయాల్లో ఉదయం ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఆలయాల వద్ద ప్రత్యేకంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీతంపాలెంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, వేంపాడు లో ఎంపీటీసీ కుంచే మధు, చినదొడ్డి గాల్లులో వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు, సరిపల్లి వాణిపాలెంలో శీరం నరసింహమూర్తి తదితరులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలు శ్రీకృష్ణ ఆలయాల వద్ద అన్న సమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలి సహజ సంపదల దోపిడీకే కూటమి ప్రాధాన్యత.

- ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాల తరలింపును తక్షణమే నిలిపివేయాలి.
- విశాఖ ప్రజలకు నాణ్య మైన తాగునీరు అందించాలి.
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బి.ఎస్. కృష్ణ (ఆల్ఫా కృష్ణ).




**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డు లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బి.ఎస్. కృష్ణ (ఆల్ఫా కృష్ణ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వ పాలన పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా పై ప్రత్యేక మైన దృష్టి పెట్టామని చెబుతున్న కూటమి ప్రభుత్వం, వాస్తవానికి ప్రజా సంక్షేమం పై కాకుండా విశాఖ జిల్లా లోని సహజసిద్ధ మైన వనరులను కొల్లగొట్టడం పైనే దృష్టి పెట్టిందని బి.ఎస్. కృష్ణ ఆరోపించారు. కొండలు, మట్టి, సహజ వనరుల తరలింపు పై ప్రజల నుంచి అనేక అభ్యంతరాలు వస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కనీసం కన్నెత్తి చూడకపోవడం దురదృష్టకరమన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల కోసం సంపద సృష్టించకుండా, కొంత మంది వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం విశాఖ సహజ సంపదను దోచుకుంటోంది అని ఆయన విమర్శించారు. ఉమ్మడి విశాఖ జిల్లా లోని వివిధ ప్రాంతాల్లో కొండలు, మట్టి తదితర సహజ వనరుల తరలింపు జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల సమస్యల పై దృష్టి పెట్టకుండా అధికార పార్టీ నాయకుల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాల తరలింపు అంశం పై బి.ఎస్. కృష్ణ తీవ్రంగా స్పందించారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాలను ఉన్నట్టుండి ఎందుకు తరలించాల్సి వచ్చిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి అభిప్రాయాలను పట్టించు కోకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఇలాంటి కీలక నిర్ణయాలను ప్రజలకు తెలియకుండా తీసుకోవడం అన్యాయమన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, తరలింపు తర్వాత విద్యార్థుల పరిస్థితి, వారికి కల్పించబోయే సౌకర్యాల పై ప్రభుత్వం పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. గురుకుల పాఠశాల తరలింపు వెనుక అసలు కారణం ఏమిటి?, అక్కడ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి?, తల్లిదండ్రుల ఆందోళనలకు ప్రభుత్వం ఎందుకు సమాధానం చెప్పడం లేదు? అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గురుకుల పాఠశాలను అదే ప్రదేశంలో కొనసాగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని బి.ఎస్. కృష్ణ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాలను బలోపేతం చేయాల్సిన సమయంలో ఉన్న విద్యా సంస్థలను తరలించడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశం పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సోదరులు నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతుంటే పోలీసుల ద్వారా అడ్డుకోవడం, నిర్బంధించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం సరైనదైతే ప్రజలు ప్రశ్నించకుండా పోలీసు బలగాలతో ఎందుకు అడ్డుకుంటున్నారు?, అవినీతి లేకపోతే, అక్రమం లేకపోతే ప్రజా ఉద్యమాలను ఎందుకు భయపడుతున్నారు? అని బి.ఎస్. కృష్ణ నిలదీశారు.

విశాఖలో తాగునీటి సమస్య పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి గ్రేటర్ విశాఖలో లక్షలాది మంది ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని బి.ఎస్. కృష్ణ తెలిపారు. వేసవి తీవ్రత పెరుగుతున్న సమయంలో ప్రజలకు సరిపడా నాణ్యమైన తాగునీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విశాఖ నగరానికి నీటి సరఫరా, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టులు, ప్రజలకు అందుతున్న నీటి పరిమాణం పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి విశాఖ నీటి సమస్యపై చర్చించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, వామపక్ష పార్టీలు, ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలకు తాగునీరు మాత్రమే కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారంగా మారాయని బి.ఎస్. కృష్ణ అన్నారు. సామాన్య ప్రజలు రోజువారీ జీవనం సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతు బజార్లలో సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నగరం లోని ముఖ్యమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఉచితంగా తాగునీరు అందించాలని కోరారు.

విశాఖ జిల్లా లోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల భద్రత, సౌకర్యాల పై ప్రభుత్వం కఠిన మైన పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని బి.ఎస్. కృష్ణ అన్నారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు విచారణ కమిటీలు ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా, ఆ కమిటీల నివేదికలను ప్రజలకు వెల్లడించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలు, భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.

ప్రజా సమస్యల పై ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, గిరిజనులు, రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తే వారిని అరెస్టు చేయడం, నిర్బంధించడం, కేసులు పెట్టడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని బి.ఎస్. కృష్ణ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు, ప్రజలకు ఉందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. అధికారం శాశ్వతం కాదు. ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజల కోసం ఉపయోగించాలి. ప్రజల హక్కులను కాలరాస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారు అని ఆయన అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని బి.ఎస్. కృష్ణ అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు రావడం అవసరమే అయినప్పటికీ, వాటి పేరుతో స్థానిక ప్రజలకు నష్టం కలిగించే విధానాలను ప్రభుత్వం అనుసరించకూడదన్నారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల భవిష్యత్తు, గిరిజనుల హక్కులు, తాగునీరు, నిత్యావసర వస్తువుల ధరలు వంటి అంశాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని బి.ఎస్. కృష్ణ స్పష్టం చేశారు. గురుకుల పాఠశాల తరలింపును తక్షణమే నిలిపివేయాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలని, నీటి సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. సహజ వనరుల తరలింపు పై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ యంత్రాంగం పారదర్శకంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, ప్రశ్నించే ప్రతిపక్షాలను అణచివేస్తూ, పోలీసు బలగాలతో పరిపాలన కొనసాగించడం ఎక్కువ కాలం సాధ్యం కాదు. ప్రజల కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం, గిరిజనుల హక్కుల కోసం, విశాఖ ప్రజల కనీస అవసరాల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది. అవసరమైతే దీక్షలు, నిరసనలు, ప్రజా ఉద్యమాలు చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నాం" అని బి.ఎస్. కృష్ణ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తన విధానాలను పునఃసమీక్షించి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విశాఖ జిల్లాలోని ప్రజా సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఆరోగ్యంగా జీవించాలి.

- పుట్టి పెరిగింది, డాక్టర్ అయ్యింది విశాఖపట్నం లోనే.
- నా పిల్లలకు నేనే రోల్ మోడల్.
- వైద్యశాలకే పరిమితం కాకుండా అందరికీ వైద్య సేవలు అందించాలి.
- డాక్టర్ మాలినీ దాసరి.









**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఆరోగ్యంగా జీవించాలి అని అందాల సుందరి డాక్టర్ మాలినీ దాసరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం పెద్దగాడి కి చేరువలో ఉన్న సంకల్ప కళా గ్రామం లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానంగా ఇటీవల అమెరికా అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అధ్యక్షులు నుంచి అవార్డు సాధించిన ఈమె పుట్టి పెరిగింది, డాక్టర్ అయ్యిందీ విశాఖపట్నం లోనే అని పేర్కొన్నారు. కాగా వైద్యశాలకే పరిమితం కాకూడదు అని "వాక్ బియాండ్ ద వైట్ కోట్" అనే పేరుతో విభిన్న వైద్య సేవలు గురించి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. అందరికీ వైద్య సేవలు అందించాలి అనేది తమ లక్ష్యమని వివరించారు. ఆమె ఫ్యాకల్టీ అవార్డు ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ మెంటర్ షిప్, హనరరి అవుట్ స్టాండింగ్ మెట్యూర్ గర్ల్ హూ ఇన్స్పైర్స్, హనరీ-షేడ్స్ ఆఫ్ సక్సెస్ 2026, మిసెస్ తెలుగు యుఎస్ ఎం 2025, మిసెస్ ఇండియా వరల్డ్ 2025, మిసెస్ ఇండియా యుఎస్ ఎ 2024, మిసెస్ లూసియానా యూనివర్స్ 2024 గా అందాల సుందరి గుర్తింపు, అవార్డులూ సాధించానని, కానీ ఇది చాలదని ప్రతి ఒక్కరికీ తనవంతు సేవలు అందించాలని కృషి చేస్తున్నానని, ఇంకా ఏదో చేయాలనే తపన తనలో ఉంది అన్నారు. నా పిల్లలకు నేనే రోల్ మోడల్ అవ్వాలనే ఆలోచన తో తనతో వెంట పెట్టుకొని పర్యటిస్తున్నానని వివరించారు. సంకల్ప కళా గ్రామం గురించి అమెరికా లో పలువురు మిత్రులు చెప్పగా విని వచ్చానన్నారు. అయితే తాను విన్న దాని కంటే బాగుంది అని వివరించారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలు, ఆహార పదార్థాలు, ప్రకృతి ఆధారిత రంగులతో తయారు అయిన బట్టలు, కొయ్య బొమ్మలు, కట్టె గానుగ నూనేలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు తనను బాగా ఆకర్షించాయి అని వివరించారు. మట్టి తో తయారు చేసిన ప్రతిమలు చాలా ఆరోగ్యకరం అయిన ప్రక్రియలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అందాల సుందరి డాక్టర్ మాలినీ దాసరి తల్లి దాసరి లక్ష్మీ కుమారి, కుమార్తెలు జి సమైక్య, జి సమైన పాల్గొని మాట్లాడారు. సంకల్ప కళా గ్రామం కీలక ప్రతినిధి పార్వతి అందాల సుందరి డాక్టర్ మాలినీ దాసరి కి నూలు వస్త్రం తో, ప్రకృతి ఆధారిత రంగులతో నెసిన శాలువా కప్పి సత్కరించారు. అనంతరం సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, కళా గ్రామం ద్వారా పర్యావరణ చైతన్యం ప్రజల్లో వ్యాప్తి చేస్తున్న జమీలియా, ప్రకృతి రైతు నరేష్, ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సమన్వయకర్త భాస్కర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంస్థ సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

# నక్కపల్లి మండలంలోజిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆరుగురు ఎంపిక



మండల విద్యాశాఖ అధికారి కె.నరేష్





**నక్కపల్లి, పెన్ సత్తా,సెప్టెంబరు04:** విద్యాశాఖ విడుదల చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు నక్కపల్లి మండలం నుండి ఆరుగురు ఉపాధ్యాయులు ఎంపికయినట్లు మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ శు క్రవారం స్థానిక విలేఖరులకు తెలియజేశారు. ఎంపికయిన వారిలో బందారు కొండలరావు రాజయ్యపేట, కందూకూరి విజయలక్ష్మి డి.ఎల్.పురం, బోడపాటి నాగమణి వేంపాడు కొత్తూరు, కె.చిన్నారావు దోసలపాడు, ఓ.అంజలి చినదొడ్డిగల్లు 2, గొడిచర్ల హై స్కూల్ హెచ్ఎం ఎస్. బి. వి సత్య కుమార్ లు ఎంపికయ్యారు.ఇటీవల కాలంలో లీప్ యాప్ ద్వారా విద్యాశాఖ ప్రవేశపెట్టిన పథకాలను. ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదుచేయడం,పాఠశాలల పనివేళలలోనే కాకుండా అదనపు సమయాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించుట, తల్లిదండ్రుల సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి కృషిచేయడం, కృత్యాధార బోధనలతో బోధించి సత్ఫలితాలను సాధించడం వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారాలను ఎంపికచేసినట్లు ఆయన తెలియజేశారు.ఎంపికయిన ఉపాధ్యాయులు ఈనెల 5 న ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.వీరిని స్థానిక గ్రామపెద్దలు,సహచర ఉపాధ్యాయులు,వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.మండలంలో ఒకేసారి ఆరుగురు ఉపాధ్యాయులు ఎంపికకావడం చరిత్రలో ఇదే మొదటిసారని ఎం ఈ వో నరేష్ తెలిపారు.







# తరిగొప్పలకు రూ.4.10 కోట్ల అభివృద్ధి పనులు యార్లగడ్డ.





- రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించిన తరిగొప్పల--మానికొండ రోడ్డు ప్రారంభం.
- రూ.27.30 లక్షలతో 7 సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే.
- మైనస్ వచ్చిన గ్రామాలకూ వివక్ష లేకుండా అభివృద్ధి యార్లగడ్డ.
- 77 వేల మందికి ఇంటింటికీ ఉచిత రక్త పరీక్షలు నిర్వహించాం.
- రూ.100 కోట్ల నిధులకు సీఎం, పవన్, లోకేష్ కు యార్లగడ్డ కృతజ్ఞతలు.

**గన్నవరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**అభివృద్ధి విషయంలో ఓట్లు, రాజకీయాలకు తావు లేదని, ప్రతి గ్రామాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఉంగుటూరు మండలం తరిగొప్పల గ్రామంలో శు క్రవారం నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రూ.27.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఏడు సీసీ రోడ్లను, రూ.2.50 కోట్లతో నిర్మించిన తరిగొప్పల--మానికొండ రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తరిగొప్పల--మానికొండ రహదారి నియోజకవర్గంలో అత్యంత దారుణ మైన రహదారిగా ఉండేదని, గోతుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా ఈ రహదారికే రూ.2.50 కోట్లు కేటాయించడం తనకు సంతృప్తి నిచ్చిందన్నారు. గత ప్రభుత్వం రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో అన్ని పనులను ఒకేసారి చేపట్టాల్సి వచ్చిందని, ఆలస్యమైనందుకు గ్రామస్తులకు క్షమాపణ కోరారు. ఈ రహదారి పూర్తవడంతో మానికొండకు అరగంట పట్టే ప్రయాణం ఇప్పుడు ఐదు నిమిషాలకు తగ్గిందని స్థానిక వ్యాపారులు చెబుతున్నారని తెలిపారు. గ్రామంలో ఇప్పటికే రూ.27.30 లక్షలతో సీసీ రోడ్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్, 38 విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ పనులకు రూ.42 లక్షలు వెచ్చించామని, ఇప్పటివరకు తరిగొప్పలకు రూ.2.91 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని చెప్పారు. జలజీవన్ మిషన్ కింద రూ.1.10 కోట్ల పైపులైన్ పనులు, గోకుల చెట్ల నిర్మాణానికి రూ.9.70 లక్షలతో కలిపి గ్రామానికి మొత్తం రూ.4.10 కోట్ల విలువైన పనులు చేపట్టినట్లు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో తరిగొప్పలతో పాటు మానికొండ, నాగవరప్పాడు, చిన్నఅవుటపల్లి, మడిచెర్ల, బండారుగూడెం, వీరవల్లి వంటి గ్రామాల్లో తనకు తక్కువ ఓట్లు వచ్చినా అభివృద్ధిలో ఎక్కడా వివక్ష చూపలేదని యార్లగడ్డ స్పష్టం చేశారు. గతంలో 20--30 మీటర్ల రోడ్లను కూడా రాజకీయ కక్షతో నిలిపివేసిన పరిస్థితిని మార్చామని అన్నారు. వైసీపీ కార్యకర్తలపై కూడా తప్పుడు కేసులు పెట్టలేదని, ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికే రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. తరిగొప్పల--వెల్దిపాడు డొంక రోడ్డుకు రూ.90 లక్షలతో గ్రావెల్, బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి రూ.2.90 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. గ్రామంలో 2,357 మంది జనాభా ఉండగా 2,234 మందికి ఇంటి వద్దకే వెళ్లి ఉచిత రక్తపరీక్షలు నిర్వహించామని తెలిపారు. నాగవరప్పాడులో వెయ్యికి పైగా, ముస్తాబాదలో 6,500 మందికి పరీక్షలు చేసినట్లు చెప్పారు. మూడు మండలాల్లో ఇప్పటివరకు 77 వేల మందికి పైగా పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో ఉచిత రక్తపరీక్షలు నిర్వహించామని, బీసీ, ఎస్సీ, ఓసీ అనే తేడా లేకుండా ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు రైతుల విజ్ఞప్తి పై వెంటనే అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. కోమటికుంట వద్ద గేటు ఎత్తు పెంచి వారం రోజుల్లో నీటి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించిందని యార్లగడ్డ తెలిపారు. పోలవరం--ఏలూరు కాలువ అనుసంధానానికి రూ.38 కోట్లు, ఎనికేపాడు యూటీ పనులకు రూ.36 కోట్లు, ఆత్కూరు హై లెవెల్ వంతెన కోసం రూ.21 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా కూడా గన్నవరం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజలు, అధికారులు, మీడియా సహకారంతో ఆ దిశగా ముందుకు సాగుతానని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## మా సమస్యలు పరిష్కరించేంతవరకు
# మా పోరాటాలు ఆగవు

ఏపిఎంహెచ్సి జేఏసీ.. వెంకట రామాంజనేయులు




**ధర్మవరం,సెప్టెంబర్ 04 (పెన్ సత్తా)** మా సమస్యలు పరిష్కరించేంతవరకు మా పోరాటాలు ఆగవు అని ఏపీ ఎంహెచ్సి జేఏసీ ప్రతినిధుల ఆదేశాల మేరకు 30 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని నిర్వహించామని వెంకట రామాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
ఈ నిరసన శాంతియుత కార్యక్రమం సెప్టెంబర్ నాలుగవ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులు, శాంతియుత నిరసన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.మా సేవ న్యాయమైనదని మా డిమాండు సమంజసమైనదని మా ఐక్యతే మా బలము అని వారు స్పష్టం చేశారు. అత్యవసరమైన వైద్య సేవలు రోగుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఐక్యతతో పోరాటం చేస్తే తప్పక విజయం లభిస్తుందని వారు తెలిపారు. అంతేకాకుండా 30 రోజుల కార్యాచరణను తప్పక అమలు చేసి తీరుతామని తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగులకు నూరు శాతం జీతాలు చెల్లించాలని, ఉద్యోగులందరికీ పిఎఫ్ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు 50 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని, మెడికల్ లీవ్,హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలు కల్పించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ జాన్, పద్మ,కమలమ్మ, జయమ్మ,మహాదేవి, ఉమారాణి,అశ్విని, ముస్కాన్,హరి, రాధాకృష్ణ,చిన్న లలిత తదితరుల సిస్టర్లు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన




**ధర్మవరం,సెప్టెంబర్ 04 (పెన్ సత్తా)**కృష్ణాష్టమి సందర్భంగా ధర్మవరం యాదవ వీధి లోని శ్రీకృష్ణ మందిరం వద్ద డాక్టర్ వివేక్ కుళ్ళాయప్ప , యాదవ కుల కమిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ధర్మవరం బ్రాహ్మణ విధికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ గారి శిష్య బృందం చే నాట్య ప్రదర్శన జరిగింది.15 మంది విద్యార్థినులు."శ్రీకృష్ణ లీలామృతం" అను నృత్య రూపకం ప్రదర్శించటం జరిగింది.నిర్వాహకులు బాబు బాలాజీ ను సన్మానించి పిల్లలకు బహుమతులు అందచేశారు.

## ఉపాధ్యాయురాలు శ్రావణికి ప్రతిష్టాత్మకమైన
# రాష్ట్ర ఉత్తమ అవార్డు లభ్యం

ప్రిన్సిపాల్ పద్మశ్రీ



**ధర్మవరం,సెప్టెంబర్ 04 (పెన్ సత్తా)** పట్టణంలోని పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ ఒ జూనియర్ కాలేజీలో పీజీటీ ఫిజిక్స్‌గా విధులు నిర్వహిస్తున్న సి.వి. శ్రావణి కి ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ,ఈ అవార్డు సాధించడం ద్వారా మోడల్ స్కూల్ ధర్మవరం ఖ్యాతిని మరింత పెంచారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ పద్మశ్రీ తో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కలసి సి.వి.శ్రావణిని అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు.
భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బూడిదైన బస్సును పరిశీలించిన ఎస్పీ జగదీష్.



**అనంతపురం, పెన్ సత్తా, సెప్టెంబర్ 04:**బెంగళూరు నుంచి హైదరాబాద్ కు బయలుదేరిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అనంతపురం జిల్లా లోని పెద్దవడగూరు మండలం మిడతూరు సమీపం లోని జాతీయ రహదారి పై అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ జగదీష్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీవ్రతను పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగింది?, మంటలు వ్యాపించడానికి గల కారణాలేంటి? అనే వివరాలను స్థానిక డీఎస్పీ, సీఐలను అడిగి తెలుసుకున్నారు. ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, సీఐలు నరేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్, ఎస్సై రాఘవేంద్రప్ప పాల్గొన్నారు.

# ఫోక్స్‌వ్యాగన్‌లో భారీగా ఉద్యోగాల కోత
## లక్ష మందిని తీసేస్తామని ప్రకటన

జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ భారీగా ఉద్యోగ కోతలకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలను తొలగించేందుకు నిర్ణయించినట్లుగా ప్రకటించింది. ఈ దశాబ్దం చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తి కానుందని వెల్లడించారు. ఈ మేరకు కంపెనీ యాజమాన్యం, కార్మిక సంఘాలు ఒక అంగీకారానికి వచ్చాయని పేర్కొంది. ఇందులో ఇప్పటికే 50 వేల ఉద్యోగాల కోతకు అంగీకరించగా.. తాజాగా మరో 50 వేల పోస్టులను తొలగించేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పింది. కాగా, కంపెనీ చరిత్రలోనే కాకుండా ప్రపంచ ఆటోమొబైల్ రంగంలోనే ఇది అతిపెద్ద పునర్వ్యవస్థీకరణగా నిలవనుంది. కంపెనీ ఆర్థికపరమైన అంశాలకు తగినట్లుగా ఉద్యోగుల సంఖ్యను క్రమబద్ధీకరించడం తప్పనిసరని ఫోక్స్‌వ్యాగన్ కంపెనీ ఈ సందర్భంగా పేర్కొంది. అమెరికా సుంకాలు, ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్‌లో హెచ్చుతగ్గులు, ముఖ్యంగా చైనాకు చెందిన సంస్థల నుంచి పెరుగుతున్న పోటీ కారణంగా యూరప్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే లేఆఫ్స్‌కు నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఫోక్స్‌వ్యాగన్ కంపెనీలో దాదాపు 6.67 లక్షల మంది పనిచేస్తున్నారు. ఒక్క జర్మనీలోని దాదాపు 43 శాతం మంది విధులు నిర్వహిస్తున్నారు. కాగా, ఆ కంపెనీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలను తగ్గిస్తామని ప్రకటించింది. అంటే మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 15 శాతానికి సమానం అన్నమాట. ఈ ఉద్యోగాల కోతను కార్మిక సంఘాలు వ్యతిరేకించినట్లుగా గతంలో వార్తలు వచ్చాయి.




అయితే తాజా ప్రకటనలో మాత్రం కార్మిక సంఘాలు కూడా అంగీకరించినట్లు తెలపడం గమనార్హం. కాగా, హ్యానోవర్, ఎమ్డెన్, జ్వికావ్, నెకార్సుల్మ్‌లోని నాలుగు జర్మన్ ప్లాంట్ల దీర్ఘకాలిక భవిష్యత్తుపై స్పష్టత లేదని కంపెనీ తెలిపింది. అయితే ఈ ప్లాంట్లకు ప్రత్యామ్నాయ వినియోగ మార్గాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. పూర్తి స్థాయి ప్లాంట్లను జర్మనీలో మూసివేయడం వోక్స్‌వ్యాగన్‌కు ఇదే తొలిసారి కానుందని కార్మిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ప్లాంట్ల మూసివేతకు ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఐజీ మెటల్ యూనియన్ స్పష్టం చేసింది. కార్మికులు, లోయర్ సాక్సనీ రాష్ట్రంతో కలిసి చర్చల ద్వారా రాజీ కుదిరిందని తెలిపింది.

## బిజినెస్

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..
### సెన్సెక్స్ 362 పాయింట్లు లాభం



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 362 పాయింట్లు పెరగగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 24 పాయింట్లు పెరిగింది. దీంతో నాలుగు రోజులుగా సాగిన నష్టాలకు శుక్రవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 531.88 పాయింట్ల పెరుగుదలతో 76,684.74 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 78.25 పాయింట్ల పెరుగుదలతో 23,951.70 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 362.57 పాయింట్ల లాభంతో 76,515.43 వద్ద, నిఫ్టీ 24.25 పాయింట్ల లాభంతో 23,897.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 విలువ 0.25 శాతం నష్టపోగా, నిఫ్టీ మైక్రోక్యాప్ 250 కూడా 0.67 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ 0.90 శాతం పడిపోగా, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 1.07 శాతం పెరిగింది. 30 షేర్ బీఎస్ఈ ఇండెక్స్‌లో రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ లాభాల్లో ముగిశాయి. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, మారుతి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 95.52 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,472 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.49 వద్ద ఉంది. మరోవైపు ఆసియన్ మార్కెట్లు కూడా ఈ రోజు లాభాల్లోనే ముగిశాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి అడ్వాన్సుడ్ 1.3 శాతం, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ 1.11 శాతం, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ 0.35 శాతం లాభపడ్డాయి. అమెరికన్ మార్కెట్లు కూడా 1 శాతానికి పైగా లాభాల్లో ముగిశాయి.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్..
### ప్రాజెక్ట్‌కు ఒక్కరూ ముందుకు రాలేదు

దిల్లీ: కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ కరవైంది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకం కింద ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒక్కరూ ముందుకు రాలేదు. సెప్టెంబర్ 7తో ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగియనుండగా.. ప్రైవేటు సంస్థల నుంచి గానీ, ప్రభుత్వ రంగం నుంచి గానీ ఒక్క దరఖాస్తూ రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మన దేశంలో బొగ్గు నిల్వలు పుష్కలం. కానీ కర్బన ఉద్గారాల బెడద కారణంగా వాటిని సమర్థంగా వినియోగించుకోలేక.. ఇంధన అవసరాల కోసం దిగుమతులపైనే అధికంగా ఆధారపడుతున్నాం. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు 'బొగ్గు వాయువీకరణ (కోల్ గ్యాసిఫికేషన్)' విధానాన్ని ఆయుధంగా మలచుకోవాలని కేంద్రం తాజాగా సంకల్పించింది. ఇందుకోసం రూ.37,500 కోట్లతో ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర పడింది. 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడమే లక్ష్యంగా ఇటీవల ఈ పథకాన్ని కేంద్రం ప్రకటించింది.

# అడోబ్ కొత్త సీఈఓ.. ఎవరీ అనిల్ చక్రవర్తి?

అడోబ్ సంస్థకు కొత్త సీఈఓగా అనిల్ చక్రవర్తి నియమితులయ్యారు. డిసెంబర్ 1 నుంచి ఆయన ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు దాదాపు 18 ఏళ్లుగా సంస్థకు నాయకత్వం వహించిన శంతను నారాయణ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌గా కొనసాగనున్నారు. అనిల్ చక్రవర్తి జనవరి 2020లో అడోబ్‌లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, దాని డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ జనరల్ మేనేజర్‌గా చేరారు. సంవత్సరం తరువాత.. అతను కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో అంతటా ఎంటర్‌ప్రైజ్ కస్టమర్‌లకు సేవలు అందించే అడోబ్ యొక్క ప్రపంచవ్యాప్త ఫీల్డ్ కార్యకలాపాల బాధ్యతను కూడా స్వీకరించారు. డిసెంబర్ 2021లో, ఆయన డిజిటల్ ఎక్స్‌పీరియన్స్, ప్రపంచవ్యాప్త ఫీల్డ్ ఆపరేషన్స్ విభాగానికి అధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. అడోబ్‌లో చేరడానికి ముందు, చక్రవర్తి నాలుగు సంవత్సరాల పాటు ఇన్ఫర్మాటికా సీఈఓగా పనిచేశారు. ఆయన తొలుత 2013లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఈ ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ డేటా మేనేజ్‌మెంట్ కంపెనీలో చేరారు. తన కెరీర్ ప్రారంభంలో, ఆయన సిమాంటెక్ అండ్ వెరిసైన్‌లలో ఎగ్జిక్యూటివ్ పదవులను నిర్వహించారు. మెకిన్సీ ౘ కంపెనీలో కూడా పనిచేశారు. దీనివల్ల ఆయనకు టెక్నాలజీ పరిశ్రమలోని వివిధ రంగాలలో అనుభవం లభించింది. చక్రవర్తి భారతదేశంలోని వారణాసి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ పట్టా పొందారు. ఆయన మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్



టెక్నాలజీ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్, పిహెచ్.డి. పట్టాలను కూడా పొందారు.

# దౌత్య అనుబంధానికి క్రికెట్ కళ..
# జపాన్‌తో టీ20కి టీమిండియా సై..!

ఆసియా క్రీడల సన్నద్ధతలో ఉన్న భారత పురుషుల జట్టు అంతకంటే ముందే జపాన్‌తో టీ20 మ్యాచ్ ఆడనుంది. ఇండియా, జపాన్ మధ్య దౌత్య బంధానికి ప్రతీకగా ఇరుదేశాల జట్లు పొట్టి ఫార్మాట్‌లో తలపడనున్నాయి. భారత్, జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మొదలై 75 ఏళ్లు కావొస్తోంది. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పునస్కరించుకొని.. ఏకైక టీ20 మ్యాచ్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది. ఒలింపిక్స్, పారాలింపిక్స్ ఆతిథ్య హక్కులకోసం ప్రయత్నిస్తున్న భారత్ ఆ దిశగా 'స్పోర్ట్స్ 75'తో తొలి అడుగు వేయనుంది. ఇండియా, జపాన్ మధ్య క్రీడల్లో పరస్పర సహకారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ, జపాన్ ప్రధాని సనే తకైచీలు మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగానే భారత్, జపాన్ ద్వైపాక్షిక బంధానికి 75 ఏళ్లు వస్తున్నాయి. ఈ సందర్భంగా ఇరుదేశాల క్రికెట్ జట్ల మధ్య టీ20 మ్యాచ్ ఖరారైంది.

ఈ అంశంపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. 'చరిత్రాత్మక సందర్భంలో భాగం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. జపాన్ వేదికగా ఇండియా, జపాన్ పురుషుల జట్లు ఏకైక టీ20 ఆడనున్నాయి. ప్రపంచ క్రికెట్‌లో ఇది చాలా ప్రధానమైనది. జపాన్, తూర్పు ఆసియాలో క్రికెట్ వ్యాప్తికోసం ఈ మ్యాచ్ ఉపయోగపడనుంది' అని వెల్లడించాడు. 'భారత్, జపాన్ మధ్య సుదీర్ఘ అనుబంధం, స్నేహం ఉంది. ఇరుదేశాల 75 ఏళ్ల దౌత్య అనుబంధ వేడుకల్లో క్రికెట్ భాగం కానుంది. ఏకైక టీ20 సాధ్యపడేందుకు కృషి చేసిన జపాన్ క్రికెట్ సంఘానికి




ధన్యవాదాలు. ఆ దేశంలో క్రికెట్ పురోగతికోసం జేసీఏతో కలిసి బీసీసీఐ చర్యలు తీసుకోనుంది' అని సైకియా పేర్కొన్నాడు. జేసీఏ సీఈవో నవోకి మియాజి మాట్లాడుతూ.. 'వరల్డ్ ఛాంపియన్‌ను మా దేశానికి ఆహ్వానించడం మా క్రికెట్ సంఘానికి చరిత్రాత్మకమైన సందర్భం. టీ20 నిర్వహణ కోసం మాతో కలిసి పని చేస్తున్న బీసీసీఐకి కృతజ్ఞతలు. ఇరుదేశాల 75 ఏళ్ల దౌత్య అనుబంధ వేడుకల్లో ఈ మ్యాచ్ చూసేందుకు వచ్చే భారత, క్రికెట్ అభిమానులకు ఆత్మీయ స్వాగతం పలుకుతాం' అని పేర్కొన్నాడు. తొచిగిలోని సాంటో ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో సెప్టెంబర్ 22వ తేదీన ఏకైక టీ20 మ్యాచ్ ఉంటుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

### వరల్డ్‌కప్ విజేతపై రెండేళ్ల నిషేధం..
### 62 మందిపై బీసీసీఐ చర్యలు..!



దేశవాళీ క్రికెట్‌లో మెరుస్తున్న యువ క్రికెటర్లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి బిగ్ షాకిచ్చింది. అండర్-19 వరల్డ్‌కప్ విజేత రవి కుమార్ అండర్19 స్క్వాడ్‌లోని రోహిత్ యాదవ్‌లపై నిషేధం విధించింది. వయసు పరమైన నేరానికి పాల్పడినందున వీరిద్దరిని రెండేళ్లు సస్పెండ్ చేసింది బీసీసీఐ. రోహిత్ యాదవ్‌పై రెండేళ్లు నిషేధం విధించాం. మరో 62మందిని కూడా రెండేళ్ల కాలానికి సస్పెండ్ చేశాం అని శుక్రవారం బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత అండర్-19 స్క్వాడ్‌లోని రోహిత్ యాదవ్‌పై రెండేళ్ల నిషేధం విధించింది బీసీసీఐ. ఇటీవలే శ్రీలంకపై రాణించి.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన ఈ లెగ్ స్పిన్నర్‌కు ఇది ఊహించని షాక్. అలానే 2022లో అండర్-19 వరల్డ్‌కప్ గెలుపొందిన భారత జట్టులోని సభ్యుడు రవి కుమార్ కూడా వేటుకు గురయ్యాడు. ఉత్తరప్రదేశ్‌కు చెదిన రోహిత్ జట్టులో చోటు కోసం తన వయసును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని పసిగట్టిన బీసీసీఐ విచారణ చేపట్టింది. శ్రీలంక పర్యటన సమయంలో అతడు సమర్పించిన వయసు ధ్రువీకరణ పత్రాల్లో పుట్టిన సంవత్సరం వేర్వేరుగా ఉంది. ఒకదాంట్లో రోహిత్ 2007లో జన్మించినట్టు ఉండగా.. ఆధార్ కార్డులో మాత్రం 2009లో రోహిత్ పుట్టినట్టు ఉంది. ఇదివరకే ఈ విషయం తెలిసిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్‌ను జూనియ్ స్థాయిలో ఆడనివ్వలేదు. ఇప్పుడు బీసీసీఐ కూడా అతడి పుట్టిన సంవత్సరంలో తేడాలు ఉండడాన్ని తీవ్రంగా పరిగణించింది. అతడు తన వయసును దాచేందుకు ప్రయత్నించాడని నిర్ధారించుకున్న భారత బోర్డు రెండేళ్లు సస్పెండ్ చేసింది. అతడితో పాటు వయసు సంబంధిత ధ్రువపత్రాలు సరిగ్గా లేని 62 మందిపై వేటు వేసింది బీసీసీఐ. అంతేకాద.. ఎడమ చేతివాటం స్పిన్నర్ విశాల్ భాట్టి సైతం ఈ లిస్ట్‌లో ఉన్నాడు.

## స్పోర్ట్స్

### ఇది ఆరంభం మాత్రమే..
### ఆ ఇద్దరి నుంచి చాలా నేర్చుకున్నా..!



మహిళల క్రికెట్‌లో పరుగుల రాణిగా అవతరించిన స్మృతి మంధాన దిగ్గజాలను వెనక్కి నెట్టేసింది. ఆసియా కప్‌లో ఒకేఒక్క మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక రన్స్, ఎక్కువ శతకాలతో రికార్డు నెలకొల్పిన మంధాన.. ఇద్దరి ఆట చూసి తాను స్ఫూర్తి పొందానని చెప్పింది. భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఆస్ట్రేలియా వెటరన్ మేగ్ లానింగ్‌ల ప్రభావం తనపై ఎంతో ఉందని చెప్పిన మంధాన.. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమేనని అంటోంది. దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్ లో శతక్కొట్టిన భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల మోత మోగించింది. శుక్రవారం హాంకాంగ్ చైనా బౌలర్లను బెంబేలెత్తించిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. పరుగుల శిఖరాన్ని అధిరోహించింది. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ రికార్డును.. అటు మేగ్ లానింగ్ అత్యధిక శతకాల రికార్డను బ్రేక్ చేసిందీ వైస్ కెప్టెన్. మ్యాచ్ అనంతరం మాట్లాడిన మంధాన ఇది ఆరంభం మాత్రమే అని చెప్పింది. భవిష్యత్‌లో మరిన్ని రికార్డులను తన పేరిట రాసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొంది. 'హాంకాంగ్ చైనాతో మ్యాచ్‌లో నేను బ్యాటింగ్‌కు వెళ్లేంత వరకూ అత్యధిక పరుగుల రికార్డు కోసం ఎన్ని రన్స్ చేయాలి? అనేది నాకు తెలియదు. మిథాలీ రాజ్ ఓ లెజెండ్. రోల్ మోడల్ కూడా. మేమంతా ఆమె బ్యాటింగ్ చూస్తూ పెరిగాం. అయితే.. అత్యధిక పరుగులతో మిథాలీ రికార్డును బ్రేక్ చేస్తానని నేను కలలో కూడా అనుకోలేదు. కానీ, ఇప్పుడు టాప్‌లో ఇద్దరు భారతీయులు ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. అలానే మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో 18 సెంచరీలతో మేగ్ లానింగ్(ఆస్ట్రేలియా)ను దాటేయడం చాలా గొప్పగా అనిపిస్తోంది. నా దృష్టిలో 18వ సంఖ్య అనేది చాలా మంచి నంబర్. మహిళల క్రికెట్‌లో దిగ్గజాలైన మిథాలీ, లానింగ్.. ఆటను చూస్తూ నేను చాలా నేర్చుకున్నా' అని మంధాన వెల్లడించింది. ప్రస్తుతం మంధాన పేరిట మూడు ఫార్మాట్లలో 10,869 పరుగలున్నాయి. మిథాలీ 10,868 రన్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక సెంచరీల విషయానికొస్తే.. మంధాన 18తో అగ్రస్థానంలో ఉండగా.. లానింగ్, లారా వొల్వార్ట్ (దక్షిణాఫ్రికా)లు 17 శతకాలతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు.

## సంపాదకీయం

# అంతంకాని యుద్ధాలు!

ప్రపంచం రెండు 'శాశ్వత యుద్ధాల' పట్ల విసిగిపోయినా, వాటిని ప్రారంభించిన పుతిన్, ట్రంప్‌లకు మాత్రం ముగించడం తెలియనట్టు కనిపిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నాలుగున్నరేళ్లు దాటగా, ఇరాన్‌పై అమెరికా దాడులు ఆరు నెలలుగా ఆగి, మళ్లీ కొనసాగుతున్నాయి. అయినా.. ఇద్దరు నేతలు మాత్రం వాటిని ఎలా ముగించాలో తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. మొదటి యుద్ధం ఇప్పటికే నాలుగున్నరేళ్లు దాటగా, రెండోది ఆరు నెలలుగా ఆగుతూ, మళ్లీ మొదలవుతూ కొనసాగుతోంది. దీని ప్రభావం ఎంతగా విస్తరించిందంటే, ప్రధాన ఆర్థిక వ్యవస్థలు తడబడుతూ, జీవన వ్యయం, ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ, యావత్ ప్రపంచమే దాని భారాన్ని మోస్తోంది. భూభాగ ప్రతీకారం కోరుకుంటున్న రష్యాలోని నిరంకుశ పాలకుడు, ప్రపంచంలోనే అత్యంత అస్థిర ప్రాంతంలో ఒక దేశాన్ని అణ్వాయుధాలతో సన్నద్ధం కాకుండా అడ్డుకోవాలని చూస్తున్న ప్రపంచ పోలీసు –ఈ ఇద్దరూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తాకట్టుగా పెట్టుకున్నారు. శాశ్వత యుద్ధాలను ఆపాల్సిన అవసరం గురించి నెమ్మదిగా గుసగుసలాడటం తప్ప, ఈ ఇద్దరిపైనా ఒత్తిడి తెచ్చి యుద్ధాలు ఆపించి ప్రపంచాన్ని శాంతియుతంగా వదిలేయమని ఒప్పించడంలో ప్రపంచ నాయకులు విఫలమయ్యారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై దాడికి ఆదేశించారు, కేవలం కొద్ది రోజుల సైనిక చర్యతోనే డొనెట్స్క్‌ను వశం చేసుకోగలమన్న అంచనాతో. అయినా, రష్యా సైన్యం ఇప్పటికీ యుద్ధభూమిలో కూరుకుపోయి, తేలికగా భర్తీ చేయలేనంతమంది సైనికులను కోల్పోతోంది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ పది లక్షలకుపైగా మరణించారని అంచనా. రష్యా ఇప్పటికే ఉక్రెయిన్ భూభాగంలో దాదాపు 20 శాతాన్ని ఆక్రమించుకుంది. ఉత్తర కొరియా నుంచి 15,000 మంది సైనికులను రష్యాకు పంపడం ద్వారా పుతిన్ తన బలగాలను భర్తీ చేసుకుంటుండగా, ఉక్రెయిన్ మాత్రం దూర శ్రేణి డ్రోన్ దాడులతో రష్యా చమురు శుద్ధి సామర్థ్యంలో 40 శాతాన్ని దెబ్బతీయగలిగింది. కోవిడ్–19 మహమ్మారి తెచ్చిన ఆర్థిక మాంద్యం నుంచి కోలుకుంటున్న ప్రపంచం ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలోనే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించింది.

తన పూర్వాధికారుల మాదిరిగా దేశాన్ని యుద్ధంలోకి లాగబోనని, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, భారత్–పాకిస్తాన్ ఘర్షణతో సహా భూమిపై ప్రతి యుద్ధాన్నీ ముగిస్తానని వాగ్దానం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పటికీ ఇరాన్‌పై అడపాదడపా బాంబు దాడులు కొనసాగిస్తున్నారు. హర్మూజ్ జలసంధిపై నౌకా దిగ్బంధనం నుంచి ఆంక్షలతో ఆర్థిక దిగ్బంధనానికి, మళ్లీ బాంబులు, ఆధునిక యుద్ధతంత్రంలోని అత్యాధునిక క్షిపణులు, డ్రోన్లకు మారుతూ ఆయన వైఖరి తరచూ మారుతోంది. ఆగస్టు 17న గడువు ముగిసిన తాత్కాలిక కాల్పుల విరమణను పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టం చేస్తూ, ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ డిమాండ్ చేయడం గమనార్హం. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు అడ్డుపడితే ఒమన్‌పైనా బాంబులు వేస్తానని ఆయన బెదిరించగా, చర్చల ద్వారా శాశ్వత శాంతి సాధించే ప్రయత్నాలు నిలిచిపోవడంతో తాము పూర్తి దూకుడు వైఖరికి మారుతామని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు ప్రకటించారు. దౌత్యం విఫలమైతే జలసంధిపై అమెరికా నౌకా దిగ్బంధనాన్ని ఛేదించేందుకు "సకాలంలో, కచ్చితమైన" సైనిక దాడి చేస్తామనీ హెచ్చరించారు. ఇరాన్ అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం, దాని క్షిపణి ఉత్పత్తిని అంతం చేయడం, నౌకాదళం, వైమానిక దళాన్ని నిర్మూలించడం, గాజాలో హమాస్, లెబనాన్‌లో హిజ్బుల్లా, యెమెన్‌లో హూతీలవంటి ప్రాంతీయ మిత్రపక్షాలకు ఇరాన్ నిధులు అందించడాన్ని ఆపడం అనే స్పష్టమైన లక్ష్యాలతో ట్రంప్ ఈ యుద్ధాన్ని ప్రారంభించారు. నాలుగు వారాలుగా అంచనా వేసిన ఈ యుద్ధం ఆరు నెలలకు చేరినా, ఆయన లక్ష్యాల్లో చాలా స్వల్ప భాగమే నెరవేరి ఉండొచ్చు, కానీ వియత్నాం లేదా అఫ్గానిస్తాన్‌లో మాదిరిగా ఒక నిష్క్రమణ ప్రణాళికను కనుగొనలేకపోతున్నారు, తన శక్తిమంతమైన సైన్యం మరోసారి యుద్ధంలో గెలవలేకపోయిందని అమెరికా అంగీకరించాల్సి వచ్చినా సరే. అసమాన యుద్ధాన్ని తెలివిగా పోరాడుతున్న స్థితిస్థాపక దేశాన్ని అమెరికా ఎదుర్కొంది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదోవంతు, గల్ఫ్‌నుంచి లోపలికి, బయటికి వెళ్లే అన్ని సరుకుల రవాణాను హర్మూజ్ జలసంధిని ఒక బేరసారాల సాధనంగా మార్చడం ద్వారా ఇరాన్ కుదించగలిగింది, దీంతో నియంత్రణను తిరిగి చేజిక్కించుకునేందుకు ట్రంప్ అసాధారణ చర్యలు తీసుకోవాల్సి వచ్చింది, ఆయన బలగాలు అయిష్టంగా ఉన్న చమురు ట్యాంకర్లను జలసంధి గుండా ఎస్కార్ట్ చేస్తున్నాయి. ఇదే సమయంలో, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నంలో భాగంగా, రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదర్చడానికి ఆగస్టు మధ్యలో అలాస్కాలో పుతిన్‌తో ట్రంప్ సమావేశమయ్యారు. అయితే డొనెట్స్క్ ప్రాంతం మొత్తం నుంచి ఉక్రెయిన్ వైదొలగాలన్న రష్యా డిమాండ్‌కు జెలెన్స్కీ అంగీకరించకపోవడంతో ఆ చర్చలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

ఉక్రెయిన్ నుంచి డొనెట్స్క్‌ను రష్యా తీసుకోకపోతే తన స్వదేశీయులే తనను ఉరితీస్తారేమోనని భయపడుతున్నానని చెప్పిన పుతిన్, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని యుద్ధాన్ని విస్తరించాలని బెదిరించడమే కాకుండా, అమెరికా యుద్ధనౌకలను ఎదుర్కొనే క్షిపణి సామర్థ్యంతో ఇరాన్‌ను ఆయుధసన్నద్ధం చేయడంలోనూ సాయపడుతున్నారు. అమెరికా సైనిక స్థావరాలపై గూఢచార సమాచారాన్ని రష్యా ఇరాన్‌కు అందిస్తోందన్న జెలెన్స్కీ ఆరోపణను ట్రంప్ తోసిపుచ్చినా, ఇరు యుద్ధాల మధ్య పరోక్ష అనుసంధానం ఉందన్న అనుమానాలు మాత్రం బలపడుతూనే ఉన్నాయి. ఇదిలావుండగా, ఇజ్రాయెల్ దాడి వైఖరినే కొనసాగిస్తూ, అప్పుడప్పుడు గాజాలో దాడులు చేస్తూ ఇప్పటికీ పౌరులను చంపుతోంది. పుతిన్, ట్రంప్‌లకు తమ సొంత ప్రజలు కేవలం మృతదేహాల సంచుల రూపంలోనే కాకుండా, మరెన్నో రకాలుగా బాధపడుతున్నారన్న విషయం పెద్దగా పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. అమెరికన్లు పెట్రోల్ బంకుల వద్ద, సూపర్‌మార్కెట్లలో నిత్యావసరాలకు ఎక్కువ చెల్లిస్తుండగా, యుద్ధం మొదలైనప్పటి నుంచి యువకులు గుంపులుగా దేశం విడిచి పారిపోతున్నా రష్యన్లు ద్రవ్యోల్బణంతో పోరాడుతున్నారు. హర్మూజ్ జలసంధిని నిర్వహించే విషయంలో ఇరాన్, ఒమన్ దాదాపు ఒక అవగాహనకు చేరువయ్యారన్న వార్తలు వస్తున్నా, పూర్తిస్థాయి ఒప్పందం ఇంకా కుదరలేదు. ఈ 'శాశ్వత యుద్ధాలకు' ఎప్పటికైనా ముగింపు ఉంటుందా? అని ప్రపంచం ఇప్పటికీ ఆశ్చర్యపోతూనే ఉంది!!

## పనికొచ్చే పలుకు




# నగుబాటు నిషేధం!

ఆస్ట్రేలియా తీసుకొచ్చిన '16 ఏళ్లలోపు సోషల్ మీడియా నిషేధం' ప్రయోగం.. ఆంక్షలు పెడితే సమస్య పరిష్కారమవుతుందన్న భ్రమను కరిగిస్తోంది. నిషేధం మొదట్లో పిల్లల సోషల్ మీడియా వాడకం తగ్గినా.. ఇప్పుడు మళ్లీ పాతస్థాయికి చేరుతోంది. వీపీఎన్‌లు, తప్పుడు వయస్సు వివరాలు వంటి సాంకేతిక మార్గాలతో చిన్నారులు ఆంక్షలకు చిల్లు పెడుతున్నారు. నిషేధానికి అందని వాట్సాప్ వంటి వేదికలకు పిల్లల మళ్లింపు కొత్త సవాళ్లను తెస్తోంది. చట్టం కంటే వేగంగా టెక్నాలజీ దూసుకెళ్తుండటంతో.. చిన్నారుల డిజిటల్ భద్రతకు ప్రపంచ దేశాల ముందున్న సవాలు మరింత సంక్లిష్టమవుతోంది.

16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన చట్టం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. నిషేధం అమల్లోకి వచ్చిన కొత్తలో వాడకం తగ్గినా, ప్రస్తుతం మళ్లీ పాతస్థాయికే చేరుకుందని పేరంటల్ కంట్రోల్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'కస్టోడియా' తెలిపింది.

**ఆంక్షలను అధిగమిస్తున్న సాంకేతికత**

సైబర్ బుల్లీయింగ్, హానికరమైన అల్గారిథమ్‌ల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఆస్ట్రేలియా డిసెంబర్‌లో ఈ చట్టాన్ని తెచ్చింది. బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి దేశాలు సైతం ఇదే తరహా నిబంధనలను పరిశీలిస్తున్నాయి. అయితే, తొలి నెలల్లో వినియోగం క్రమంగా తగ్గినప్పటికీ, ఇప్పుడు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి యాప్‌లను పిల్లలు తిరిగి విస్తృతంగా వాడుతున్నారు.

ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫారమ్ టిక్‌టాక్‌ను 13 నుంచి 15 ఏళ్ల వయస్సున్న వారిలో 25.9 శాతంమంది ఇప్పటికీ వినియోగిస్తున్నారు. నిషేధానికి ముందున్న శాతంతో పోలిస్తే ఇది కేవలం ఒక్క శాతం మాత్రమే తక్కువ. ఇక 10నుంచి 12 ఏళ్ల వయస్సున్న పిల్లల వినియోగం అయితే నిషేధానికి ముందున్న స్థాయికి కేవలం 0.06 శాతం సమీపంలోకి వచ్చేసింది.

**వీపీఎన్, నకిలీ వయస్సుతో ట్రిక్స్**

"పిల్లలు వీపీఎన్ వాడుతూ తమ లొకేషన్‌ను మార్చడం లేదా వయస్సును తప్పుగా నమోదు చేయడం ద్వారా ఈ యాప్‌లలోకి ప్రవేశిస్తూ ఉండవచ్చు. నిబంధనలు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేయకపోవడమే దీనికి ప్రధాన కారణం" అని కస్టోడియో నిపుణురాలు యాస్మిన్ లండన్ స్పష్టం చేశారు.

ఈ ఆంక్షలు వర్తించని 'వాట్సాప్' వైపు పిల్లల దృష్టి మరింత మళ్లిందని నివేదిక పేర్కొంది. నెలకు కనీసం ఒకసారైనా ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం ప్లాట్‌ఫారమ్‌లను వాడిన పిల్లల డేటాను విశ్లేషించి కస్టోడియో ఈ గణాంకాలను రూపొందించింది. జూన్‌లో వెలువడిన పరిశోధనా పత్రం కూడా టీనేజర్లు సోషల్ మీడియాకు దూరంగా ఉన్నారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

**గ్లోబల్ రెవెన్యూలో జరిమానాకు న్యూజిలాండ్ సిద్ధం**

ఈ సవాళ్ల నడుమ ఇతర దేశాలు మరింత కఠిన వైఖరిని అవలంబిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించే మెటా వంటి సంస్థలకు వాటి గ్లోబల్ రెవెన్యూలో 10 శాతం వరకు జరిమానా విధించేలా చట్టం తెస్తామని న్యూజిలాండ్ ప్రభుత్వం వెల్లడించింది.


# హిమాలయాలపై ఓ కన్నీయాలి!




ఇటీవలి హిమాలయ విషాదం నుంచి బతికి బయటపడినవారి జాబితా బాధాకరంగా, నెమ్మదిగా పెరుగుతుండగా, భారీ వర్షాలు మోసుకొచ్చిన మేఘాలు ఇష్టం లేకుండానే వెనక్కి తగ్గుతున్నాయి. వాతావరణ మార్పుల నిరంకుశత్వం నుంచి ఎప్పటికైనా ఉపశమనం దొరుకుతుందా? ప్రపంచం తనను తాను రక్షించుకోవడానికి ఏకమవుతుందా? అని ప్రజలు ప్రశ్నించడం మొదలెట్టారు. ఆశాజనకమైన సంకేతాలలో ఒకటి –హిమాలయ కొండచరియల విరుపునకు కేంద్రబిందువుగా భావిస్తున్న ప్రదేశాన్ని ఒక చైనా–టిబెటన్ డ్రోన్ గుర్తించిందన్న వాదన. మరొకటి –నేపాల్, భూటాన్‌లకు లండన్ కేంద్రంగా పనిచేసే సేవ్ ద చిల్డ్రన్ ఫండ్ కంట్రీ డైరెక్టర్ తారా చెట్రీ ఇచ్చిన నివేదిక –సుమారు 600మంది రక్షించిన పిల్లలను తాత్కాలిక శిబిరాలకు తరలించారని. ఇళ్లు, కుటుంబాలు కొట్టుకుపోయిన తర్వాత కూడా వారు బతికి బయటపడటం, పేదరికంతో, భూపరివేష్టితమై ఉన్న ఈ హిమాలయ దేశం క్రూరమైన భౌగోళిక పరిస్థితిని దాటి పైకి లేవాలన్న సంకల్పానికి నిదర్శనం. అంటే, ప్రకృతితో నిరంతర పోరాటమే దాని విధి. ఆగస్టునాటి ఈ విపత్తు అత్యంత తీవ్రమైనదేమీ కాదు. నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ, కేవలం 2018–2024 మధ్యే 32,000కు పైగా వేర్వేరు ఘటనలను నమోదు చేసింది, భూకంపాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం, హిమపాతాలు, హిమానీనద విస్ఫోటనాలతో సహా విస్తృత శ్రేణి ప్రమాదాల్లో దాదాపు 3,700 మంది మరణించారు. అయితే, నేపాలీయుల, బహుశా టిబెటన్ల జ్ఞాపకాల్లోనూ శాశ్వతంగా నిలిచిపోయిన ఘటన మాత్రం 2015నాటి గోర్ఖా భూకంపమే. అప్పుడు 8,896 మంది మరణించగా, నష్టం సుమారు 700 కోట్ల డాలర్లు. అంటే అప్పటి నేపాల్ ఆర్థిక వ్యవస్థలో దాదాపు మూడోవంతుగా అంచనా. అది రాతిపతనం–హిమపాతం, గాలి పేలుడును కూడా ప్రేరేపించి, 11,253 అడుగుల ఎత్తులో ఉన్న ఒకప్పటి సుందర హిమాలయ గ్రామం లాంగ్‌టాంగ్‌ను నేలమట్టం చేసి, 350మందికిపైగా ప్రాణాలు బలిగొంది.

ఆగస్టు 26నాటి ఆకస్మిక వరదలు, గత 30 ఏళ్లలో ఈ అల్లకల్లోల హిమాలయ దేశ చరిత్రలోనే రెండో అతిపెద్ద ప్రకృతి విపత్తుగా అంచనా వేస్తున్నారు. విధ్వంసం స్థాయిని బట్టి మృతుల సంఖ్య మరింత పెరిగే భయాలు వ్యక్తమవుతున్నాయి. నేపాల్ ఒక్కటే 2,400 మందికిపైగా గల్లంతైనట్టు నివేదిస్తోంది. దాదాపు 300 మంది భారతీయ పర్యాటకులతో సహా వేలాదిమంది ఇంకా కనిపించకుండా పోయారు. వీరిలో పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన 32మంది తీర్థయాత్రికుల బృందం కూడా ఉంది. వీరు 'చలో జాయి ట్రావెల్ క్లబ్'తో నమోదు చేసుకుని, నేపాల్–చైనా టిబెట్ స్వయంప్రతిపత్త ప్రాంతం (టీఏఆర్) మధ్య సరిహద్దును దాటినట్టు తెలుస్తోంది. అయితే, టీఏఆర్ లేదా చైనా రికార్డుల్లో వారి ఆచూకీ కనిపించడం లేదు. మానవ విషాదపు భారీ కోణంపైనే దృష్టి ఇంకా కేంద్రీకృతమై ఉన్నా, డజన్ల కొద్దీ వంతెనలను పునర్నిర్మించాల్సి రావడం, వేలాది, బహుశా లక్షలాది ఇళ్లను నిర్మించాల్సి రావడం, ఆగ్రహోదగ్ర వరద జలాలు ఉధృత నదులుగా మార్చేసిన రహదారులను మళ్లీ వేయాల్సి రావడం అనివార్యమైనప్పుడు, దృష్టి క్రమంగా ఆర్థిక కోణంవైపు మళ్లుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం, భౌతిక నష్టం 130 కోట్ల డాలర్లుగా ఉండగా, పునర్నిర్మాణానికి "కొన్ని బిలియన్ డాలర్లు" ఖర్చవుతుందని నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే హెచ్చరించారు. అదే సమయంలో, తూర్పు హిమాలయ ప్రజలను ఇలాంటి పెరుగుతున్న విధ్వంసాల నుంచి తప్పించడానికి సమన్వయంతో కూడిన సమర్థ చర్యల కోసం డిమాండ్ పెరుగుతోంది. కాఠ్మాండు కేంద్రంగా పనిచేసే 'లీఫ్ హాలిడేస్' ట్రావెల్, ట్రెక్కింగ్ సంస్థ నిర్వాహకుడు గోపాల్ థాపా, హిందువులకు పవిత్రమైన కైలాస–మానససరోవర్ యాత్రకు టిబెట్‌కు తీసుకెళ్తున్న నలుగురు సింగపూర్ వాసులతో సహా 55మందిని గుర్తించడానికి హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకున్నారు. ఆగస్టు 26 ఉదయం బృంద నాయకుడు చివరిసారి మాట్లాడినప్పుడు, ఆ బృందం నేపాల్–చైనా సరిహద్దులోని గ్యిరోంగ్ పోర్ట్ కాంప్లెక్స్ లోపల ఉంది. వారు నేపాల్ వైపు వలస తనిఖీలు పూర్తి చేసుకుని, టిబెట్ వైపు మిగిలిన లాంఛనాలను పూర్తి చేయడానికి క్యూలో నిలబడి ఉన్నారు. ఈ 55 మంది బృందం విభిన్న జాతీయతల మిశ్రమం. 24 మంది మలేషియన్లు, నలుగురు సింగపూర్ వాసులు, ఏడుగురు ఉక్రెయిన్లు, ఒక ఇటాలియన్, ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు బ్రిటిష్ వారు, ఒక బెలారసియన్, 13మంది నేపాలీయులు ఉన్నారు. "55మంది గల్లంతవడం చిన్న విషయం కాదు" అని థాపా అన్నారు. తన బృంద సభ్యులను గుర్తించడానికి, పరిస్థితిని అంచనా వేయడానికి తానే స్వయంగా సుమారు 3,000 డాలర్లు వెచ్చించి హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకున్నానని ఆయన చెప్పారు. సంక్షోభం అభివృద్ధి చెందుతున్న తీరును చూసిన థాపా, దీనికి ఆశ్చర్యపోవడం లేదు. అయితే, మానవ స్వభావంలోని స్థితిస్థాపకతను నమ్ముతూ, అన్ని అసంభావ్యతలకు వ్యతిరేకంగా ఆశిస్తూ, బతికున్నవారిని రక్షించడానికి ప్రయత్నిస్తున్న నేపాల్ అధికారుల నుంచి ఏదైనా శుభవార్త కోసం ఆయన వేచి చూస్తున్నారు. "55 మందిలో కనీసం ఒక్కరైనా, ఇద్దరైనా, బహుశా పదిమందైనా బతికి ఉంటారని ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు. "కనీసం ఒక్కరు..." అని ఆయన పేర్కొన్నారు.

ఇదిలావుండగా, నేపాల్‌లో సంభవించిన విపత్తుకర ఆకస్మిక వరదల అనంతరం హిమానీనదాలు, హిమానీనద సరస్సులు, నదులను పర్యవేక్షించడానికి నిధులు, పరిశోధన, సిబ్బందితో సాయపడాల్సిన భారత్, చైనా, నేపాల్, అమెరికాలను చేర్చి అత్యవసర చర్చలు జరపాలని ఆందోళన చెందుతున్న పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. "హిమాలయ ప్రాంతం అంతటా ప్రభుత్వాలు హిమానీనదాలు, హిమానీనద సరస్సులు, వాలులు, నదులపై నిరంతర, వాస్తవ–సమయ, స్థానిక–స్థాయి పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి" అని నేషనల్ అలయెన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్, నేషనల్ అలయెన్స్ ఫర్ క్లైమేట్ అండ్ ఎకనామిక్ జస్టిస్, ఆల్–ఇండియా రివర్స్ ఫోరమ్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. హిమాలయాల్లో సంభవించిన ఈ మరణాలు, విధ్వంసాన్ని "మరో ప్రకృతి విపత్తుగా కొట్టిపారేయకూడదు" అని అది స్పష్టం చేసింది. ఎవరైనా దీన్ని పట్టించుకుంటారా? డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా అయినా పట్టించుకుంటుందా? హిమాలయాలు వేర్వేరు దేశాల సరిహద్దులను గుర్తించవు, అవి ఒకే సజీవ శిల అని ఇప్పటికే స్పష్టమైంది. ఇప్పుడు ప్రపంచం కూడా ఆ సత్యాన్ని గుర్తించి, సరిహద్దులకు అతీతంగా సమన్వయంతో స్పందించాల్సిన తరుణం ఆసన్నమైంది. లేకుంటే, ఈ 'మంచు కన్నీళ్లు' మరిన్ని ప్రాణాలను బలిగొంటూనే ఉంటాయి!! ■



విజయం సాధించినట్లు నటించడం వేరు. నిజంగా విజయవంతం కావడం వేరు. నటించడానికి జనం చూడటం అవసరం. కానీ విజయం సాధించడానికి ఎవరూ చూడనప్పుడు ఉండే క్రమశిక్షణ ముఖ్యం. ఇతరులను నమ్మించడానికి డబ్బు వృథా చేయడం ఆపేసి, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా విజయాన్ని చాటి చెప్పేలా మీ జీవితాన్ని నిర్మించుకోండి. నిజమైన విజయం చప్పట్ల కోసం కాదు.. మనలో మనం గెలిచినప్పుడు మొదలవుతుంది. ఆర్భాటం తగ్గిన కొద్దీ.. సాధన పెరుగుతుంది, ఫలితం మాట్లాడుతుంది. ఎవరూ చూడనప్పుడు వేసిన అడుగులే.. ఒకరోజు అందరూ చూసే విజయంగా మారతాయి.

–మహాదేవ

## వింతల్లో వింతలు

# అసలు దొంగలు వేరు బాసూ..!



అమెరికాలోని ఫ్లోరిడాలో ఓ బేకరీనుంచి భారీగా సినమన్ రోల్స్ కనిపించకుండా పోవడంతో యజమాని షాక్‌కు గురయ్యారు. వాటి విలువ ఏకంగా 3,100 డాలర్లు ఉండటంతో, డెలివరీ డ్రైవర్‌పైనే దొంగతనం ఆరోపణలు చేశారు. విషయం పోలీసుల వరకు వెళ్లడంతో అసలు నిజం బయటపడింది. ఆ పేస్ట్రీలు దొంగతనానికి గురికాలేదని, మరో కారణంతో అవి అక్కడినుంచి తరలిపోయినట్టు తేలింది. చివరికి ఈ ఘటనలో 'బోర్డర్ పెట్రోల్'కు సంబంధించిన ట్విస్ట్ వెలుగులోకి రావడం వైరల్‌గా మారింది.



## సంక్రాంతి రేసులో 'కాకా'.. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!


లటాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్, ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కొత్త లుక్‌లో కనిపించబోతున్న ఈ చిత్రంలో ఆయనతో పాటు నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


## సూర్య 50వ సినిమా అదేనా..

### 'రోలెక్స్'పై హీరో క్లారిటీ,

### లోకేష్ కనగరాజ్ చేతికి కీలక బాధ్యత!

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆయన.. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న సూర్య.. తన నెక్స్ట్ సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటికంటే ఇప్పుడు సినీ అభిమానుల దృష్టి సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'విక్రమ్' సినిమాలో పరిచయం చేసిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోలెక్స్‌ను హీరోగా పెట్టి ఓ పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుందనే ప్రచారం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కమల్ హాసన్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' సినిమాలో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్ లార్డ్ రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ఎంట్రీ మాత్రం సినిమాకే హైలైట్‌గా నిలిచింది.భయంకరమైన లుక్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్, క్రూరమైన నటనతో సూర్య పోషించిన రోలెక్స్ క్యారెక్టర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. సినిమా పూర్తయిన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని పూర్తి స్థాయి సినిమా రావాలని అప్పటి నుంచే అభిమానులు కోరుతున్నారు. లోకేష్ కనగరాజ్ క్రియేట్ చేసిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో రోలెక్స్ పాత్రకు ఉన్న ప్రాధాన్యత కూడా ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచింది. తాజాగా సూర్య ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం 'రోలెక్స్' కథకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని వెల్లడించినట్లు సమాచారం.దీంతో ఇంతకాలం కేవలం ప్రచారంగా వినిపించిన 'రోలెక్స్' ప్రాజెక్ట్‌పై ఇప్పుడు మరోసారి భారీ చర్చ మొదలైంది. లోకేష్ పూర్తి స్థాయి స్క్రిప్ట్ సిద్ధం చేసి సూర్యకు వినిపించిన తర్వాతే ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.సూర్య కెరీర్‌లో 50వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌ను అభిమానులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందులోనూ 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్యకు వచ్చిన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. అదే పాత్రతో పూర్తి సినిమా వస్తే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అయితే సూర్య 50వ సినిమా 'రోలెక్స్'గానే ఉంటుందని ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. సూర్య స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం లోకేష్ ఈ కథను సిద్ధం చేస్తున్నారన్న విషయం మాత్రం ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది.





## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల..
## మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక మరియు భక్తిరస అంశాల సమాహారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ వర్గాల్లో, ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ, ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలంతో పాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీష్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. వీరితో పాటు మురళీ గౌడ్, రచ్చ రవి, అభయ్ బెతిగంటి, గౌతమ్ రాజు, దయానంద్ రెడ్డి, యాదమ్మ రాజు వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ బాధ్యతలను రాము సి.ఎం మరియు సూర్య మీసాల సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మంథెన త్రినాథ్, సత్య సోమేష్ అందిస్తున్న సంగీతం సినిమాలోని సన్నివేశాలకు ప్రాణం పోయనుందని సమాచారం. ఎడిటర్‌గా జి. రాకేష్ గౌడ్, కొరియోగ్రాఫర్లుగా ఏ.ఆర్. బాబు మరియు బాలకృష్ణ, ఫైట్ మాస్టర్‌గా రవితేజ పని చేస్తున్నారు. శ్రీరాం గుప్త సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్‌గా వివరెడ్డి, పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే టీజర్‌తో పాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## హీరోయిన్ల వివాదంపై తాప్సీ షాకింగ్ కామెంట్స్..

## ప్రేక్షకులనే నిందిస్తూ మేకర్స్ తప్పించుకుంటున్నారా?

సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన రామ్ చరణ్ 'పెద్ది' , కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాల్లో మహిళా పాత్రలను ప్రెజెంట్ చేసిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హీరోయిన్ల పాత్రలు, వారి లుక్, దుస్తులు, కెమెరా యాంగిల్స్ విషయంలో గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే అభిప్రాయాలు నెటిజన్ల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ తాప్సీ పన్ను చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తాజా చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ.. సినిమా పరిశ్రమలో 'డిమాండ్ అండ్ సప్లై' విధానం, సోషల్ మీడియా విమర్శలు, ప్రేక్షకుల అభిరుచులపై కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమాల్లో హీరోయిన్లను గ్లామర్‌గా చూపించడంపై సోషల్ మీడియాలో వచ్చే విమర్శల గురించి తాప్సీని ప్రశ్నించగా.. డిజిటల్ ప్రపంచానికి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ప్రేక్షకుల అభిప్రాయాలకు చాలా తేడా ఉంటుందని ఆమె చెప్పింది. ముఖ్యంగా మాస్ సినిమాల విషయంలో సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు సినిమాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని తాప్సీ అభిప్రాయపడింది. నెట్‌లో ఎంత చర్చ జరిగినా.. అదే గ్లామర్ ఫొటోలను జూమ్ చేసి, వివిధ యాంగిల్స్‌లో వీడియోలు తయారు చేసి వైరల్ చేసే వాళ్లు కూడా సోషల్ మీడియాలోనే ఉన్నారని ఆమె పేర్కొంది. అంటే ఒకవైపు అదే కంటెంట్‌ను విమర్శిస్తూ.. మరోవైపు దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను వైరల్ చేయడం కూడా జరుగుతోందని తాప్సీ చెప్పుకొచ్చింది. దీనిని బట్టి అలాంటి కంటెంట్‌కు సోషల్ మీడియాలో కొంత మేర ఆదరణ ఉందనే విషయాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ఆమె అభిప్రాయపడింది. సినిమా పరిశ్రమలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై తాప్సీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఇండస్ట్రీలో కూడా డిమాండ్ అండ్ సప్లై సూత్రమే పనిచేస్తుందని ఆమె చెప్పింది. ప్రేక్షకులు ఇలాంటి కంటెంట్‌ను కోరుకుంటున్నారని, దాని ద్వారా సినిమాలకు డబ్బులు వస్తాయని నిర్మాతలు, దర్శకులు భావించినప్పుడు అదే తరహా సినిమాలు, సన్నివేశాలు తెరకెక్కుతాయని తాప్సీ పేర్కొంది. అలా క్రమంగా సినిమా కథ, కళ, నటన వంటి అంశాలు వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడింది. కరోనా మహమ్మారికి ముందు సినీ పరిశ్రమ మంచి మార్పు దిశగా పయనించిందని తాప్సీ చెప్పింది. అయితే ప్రస్తుతం మళ్లీ కొన్ని పాత పద్ధతులు తిరిగి వస్తున్నాయని ఆమె అభిప్రాయపడింది. సినిమా ఆశించిన స్థాయిలో లేకపోతే దానికి ప్రేక్షకుల అభిరుచులను కారణంగా చూపుతూ మేకర్స్ తప్పించుకునే పరిస్థితి ఉందని తాప్సీ వ్యాఖ్యానించింది. నటీనటులు పరిశ్రమలో మార్పు కోసం ఎంత ప్రయత్నించినా.. ప్రేక్షకుల నుంచి మద్దతు లేకపోతే ఆ పోరాటంలో విజయం సాధించడం కష్టమని ఆమె చెప్పుకొచ్చింది.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com